శాస్త్రోక్తంగా తిరుమలేశుని శ్రీచక్ర తిరుమంజనం

8 లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 04 అక్టోబరు 2025 8 పేజీలు



2లో

- అంబేద్కర్ విగ్రహానికి నిప్పు
- కలెక్టర్,ఎస్పీ పరిశీలన
- మాజీ డిప్యూటీ సిఎం నారాయణ స్వామి నిరసన
- సంఘటనా స్థలానికి టిడిపి ఎమ్మెల్యేలు
- నూతన విగ్రహం ఏర్పాటు
- నిందితులను అరెస్ట్ చేయాలంటూ వామపక్ష నేతలు డిమాండ్
- భారీగా పోలీసుల మోహరింపు

అట్టుడికిన..

జనాగ్రహం

ఆ.. ఆసుపత్రిలో

సౌకర్యాలున్నా లేనట్లే

- అంబులెన్స్ ఉన్నా నడవలేని పరిస్థితి
- జనరేటర్ ఉన్నప్పటికీ డీజిల్‌లేక మూలనపడ్డ వైనం
- రక్త పరీక్షలు, ఎక్స్‌రే ఊసే లేదు
- శాసనసభ్యులు దృష్టి సారించాలని రోగుల వేడుకోలు

2 లో

గ్యాంగ్ రేప్ కేసులో నిందితులు అరెస్ట్

- ఒంటరిగా ఉన్న ప్రేమజంట లే టార్గెట్
- నిందితులను కోర్టు వరకు నడిపించుకుని వెళ్ళిన పోలీసులు

2 లో

- సామాన్య భక్తులకు పెద్దపీట
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై భక్తులు సంతృప్తి
- మాడ వీధుల్లోని గ్యాలరీలలో షెల్టర్ ఏర్పాటుపై సాధ్యాసాధ్యాల పరిశీలన
- టిటిడి ఈవో

భక్తుల సహకారంతో..

బ్రహ్మోత్సవాలు విజయవంతం

విశాలాంధ్ర – తిరుమల కల్చరల్ : శ్రీవారి దర్శనార్థం విచ్చేసే సామాన్య భక్తులకు మరింత మెరుగ్గా శ్రీవారి దర్శనం, వసతి, అన్నప్రసాదాలు తదితర సౌకర్యాలు కల్పిస్తామని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమల అన్నమయ్య భవనంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ ఈవో

2 లో

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాజ్యాంగ నిర్మాత,దళితుల ఆరాధ్యదైవం అయిన డా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు శుక్రవారం తెల్లవారుజామున నిప్పు పెట్టారు. స్థానికులు గుర్తించి మంటలు ఆర్పారని తెలిసింది.పోలీసులు సమాచారం ఇవ్వడంతో వెదురుకుప్పం ఎస్సై వెంకట సుబ్బయ్య తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పోలీసు ఉన్నతాధికారులకి సమాచారం ఇచ్చారు.అప్పటికే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వీడియో లు వైరల్ కావడంతో జీడి నెల్లూరు నియోజకవర్గం లోని పలు ప్రాంతాల నుంచి దళిత నాయకులు,సంఘాలనేతలు దేవలంపేట లోని సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి,ఆయన కుమార్తె వైకాపా నియోజకవర్గ ఇంచార్జి కృపాలక్ష్మి నిరసన చేపట్టారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,ఎస్పీ తుషార్ డూడి సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.భారీగా పోలీసుల తో బందోబస్తు ఏర్పాటు చేశారు.అనంతరం సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం,పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్,జీడి నెల్లూరు ఎమ్మెల్యే థామస్ లతో చర్చలు జరిపారు.ఈ సందర్భంగా ఎస్పీ, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే లు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అనుచరులే ఈ ఘటనకు పాల్పడ్డారని అన్నారు.రాజకీయాల కోసం అంబేద్కర్ విగ్రహాలని వాడుకోవడం సమంజసం కాదని హితవు పలికారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ ఘటనకు పాల్పడిన వారికి సాయంత్రానికి గుర్తించి అరెస్ట్ చేయించే బాధ్యత తీసుకుంటుందని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇదే విషయం పై సీరియస్ గా తీసుకున్నారని నిందితులు ఎంతటివారైనా వదిలి పెట్టేదిలేదని అన్నారని తెలిపారు.దుండగులు ఎవరనేది అధికారులు గుర్తించారని చట్టం తనపని చేస్తుందని వివరించారు.ఈక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు,కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర,డీహెచ్ పీఎస్ నాయకులు,బీఎస్పీ నేతలు,బీజేపీ మండల అధ్యక్షుడు అశోక్ రెడ్డి,జనసేన నియోజకవర్గ బాద్యులు పొన్న యుగుందర్ అఖిలపక్షం నేతలు ఈఘటనను ఖండించారు.కాగా నూతన అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేశారు. గ్రామ రెవెన్యూ అధికారి ధనశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగిరి డీఎస్పీ సయ్యద్ అజీజ్ అహ్మద్,సిఐ హనుమంతప్ప,తహసిల్దార్ బాబు,ఎంపిడిఓ నాగమణి,తదితర అధికారులు పాల్గొన్నారు.

నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో ఓ మైనర్ బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు నిందితులను చిత్తూరు పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేకెత్తించింది. ఈ కేసును సీరియస్ గా తీసుకున్న పోలీసులు పలు రకాలుగా దర్యాప్తు చేపట్టారు .నగరంలో ఇలాంటి సంఘటనలు జరగకుండా పలువురికి గుణపాఠం కావాలన్నా ఉద్దేశంతో బాలికపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డనిందితులను పోలీస్ స్టేషన్ నుంచి కోర్టు వరకు పోలీసులు నడిపించుకుని వెళ్లారు. ఈ సంఘటనపై చిత్తూరు డి.ఎస్.పి సాయినాథ్ కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.మూరకంబట్టు సమీపంలోని నగరవనం లో ప్రేమికులు , సామాన్య ప్రజలు సేద తీరుతుంటారు. అందులోనూ వారాంతంలో వీరి తాకిడి ఎక్కువ ఉంటుంది. ఈ క్రమంలో గత శనివారం ఓ ప్రేమికుల జంట కూర్చొని మాట్లాడుతుండగా చిత్తూరు నగరానికి చెందిన ముగ్గురు యువకులు తమను ఫారెస్ట్ సిబ్బందిగా పరిచయం చేసుకొని , ఆ ప్రేమ జంటను వీడియోలు, ఫోటోలు తీసి బెదిరించి, తరువాత ఆ ముగ్గురులో ఒకరు ప్రేమజంట అబ్బాయిని మా మేడమ్ మిమ్మల్ని పిలుచుకురమ్మాన్నారని దూరంగా పిలుచుకొని వెళ్లగా ,మరో ఇద్దరు ఆ మైనర్ బాలిక పై అత్యాచారానికి ఒడిగట్టారు. ఆ అమ్మాయి కేకలు వేయగా ఒకరు నోరు నొక్కి పట్టుకోగా, మరొకరు అత్యాచారం చేసాడు. ఇలా ముగ్గురు బాలికపై అత్యాచారానికి పాల్గొన్నట్లు వివరించారు.ఈ సంఘటనపై బాధిత ప్రేమజంటలో యువకుడు గత నెల 29వ తేదీన తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని చెప్పారు. దీనిపై బాధితురాలు నుంచి వివరాలు సేకరించి, ఈ దారుణానికి పాల్పడ్డ వారిని అరెస్ట్ చేయడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో శుక్రవారం అందిన సమాచారం ఆధారంగా చిత్తూరు నగరంలోని చిన్నమ్మ గుడిపల్లి రహదారి వద్ద బాలికపై గ్యాంగ్ రేప్ కు పాల్పడ్డ చిత్తూర్ నగరం మురకంబట్టుకు చెందిన, ఎం రమేష్ (21), పి కిషోర్ (31) చిత్తూర్ నగరం సంతపేట మంగ సముద్రానికి చెందిన జె హేమంత్ ప్రసాద్(27) లను అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు.

బ్రహ్మోత్సవాలు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమంలో ఈవో భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనకు రెండవసారి శ్రీవారి సన్నిధిలో ఈవోగా అవకాశం ఇవ్వడం తన అదృష్టం అన్నారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలలో సామాన్య భక్తులు గంటల తరబడి వేచి ఉండి స్వామివారి వాహన సేవలు దర్శించుకున్నారన్నారు. భక్తులకు టిటిడి అందించిన అన్న ప్రసాదాలు, రవాణా, పారిశుద్ధ్యం, భద్రత, శ్రీవారి సేవకుల సేవలు, తదితర సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారని భక్తుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా గరుడసేవ నాడు ఉదయం ఎండ తీవ్రత, మధ్యాహ్నం మూడు సార్లు వర్షం పడిందన్నారు. ఈ సందర్భంగా భక్తులతో మాట్లాడగా, వారి విజ్ఞప్తి మేరకు నాలుగు మాడ వీధిలోని గ్యాలరీలలో వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా షెల్టర్లు ఏర్పాటుపై సాధ్యాసాధ్యాలు పరిశీలించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.అనంతరం పలువురు భక్తులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

సౌకర్యాలున్నా లేనట్లే

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో సౌకర్యాలు ఉన్నా లేనట్టే అని చెప్పవచ్చు. దీంతో వైద్యం కోసం వచ్చే రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చిన్నపిల్లల డాక్టర్ నిర్లక్ష్య ధోరణి తో వ్యవహరిస్తూ అంటీ అంటన్నట్టు పిల్లలకు వైద్యం అందిస్తుం డటంతో ఆయనపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఆసుపత్రిలో పోస్ట్ మార్టం నిర్వహించటానికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉన్నప్పటికీ డాక్టర్ ను నియమించకపోవడంతో పోస్టుమా ర్టం నిర్వహించలేక పోతున్నారు. డాక్టర్లు కేవలం చిన్నాచితక ఎమ్మెల్సీలు చేస్తూ మమ అనిపించుకుంటున్నారు. మరీ ముఖ్యమైన కేసుల్లో బయట ఆసుపత్రి నుండి అసిస్టెంట్లును తీసుకొచ్చి పోస్టుమార్టం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆసుపత్రిని నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చింది. ఎంపీ నిధులతో ఆసుపత్రికి అంబులెన్స్ వాహనాని కేటాయించినప్పటికీ డీజిల్ కానీ, డ్రైవర్ గాని లేకపోవడంతో ఆది కాస్తా చెట్టు కింద దీనావస్థలో పడి ఉంది. డిఎమ్హెచ్ఓ ఆధ్వర్యంలో నడిచే ఈ ఆసుపత్రి అంబులెన్స్ ను కొద్దిరోజుల క్రితం ఆసుపత్రిలో ఓ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు పులివర్తి నాని సతీమణి తెలుగుదేశం పార్టీ మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి అంబులెన్స్ వాహనం నడపటానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సమాచారం. అందుకు ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. రన్నింగ్ కండిషన్ లో ఉన్న జనరేటర్కు డీజిల్ వసతి లేదు. ప్రత్యేకించి చిన్నపిల్లలకు జాయింటిస్ వ్యాధి ముదిరి ఆసుపత్రిలో లైటింగ్ తెరఫి చేసుకోవడానికి రోగులు వెళ్లగా లైటింగ్ తెరపఫికి కావాల్సిన సదుపాయం ఉన్నప్పటికీ చిన్న పిల్లల డాక్టర్ చిన్నపిల్లలకు వైద్యం అందించటంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు బహిరం గంగా ఆరోపిస్తున్నారు. లైటింగ్ థెరపఫి కి వైద్యం అందించాలంటే నిరంతరాయం విద్యుత్తు సౌకర్యం ఉండాలి, విద్యుత్ ఎప్పుడు ఉంటుందో ఎప్పుడు వెళుతుందో తెలియదు, సిరమ్ బెలూబిరియన్, ఎక్సురే ఇతర టెస్టుల సౌకర్యం మా ఆసుపత్రిలో లేదు అందులోనూ నేను మధ్యాహ్నం 12 గంటల వరకే ఉంటాను కాబట్టి సాధ్యపడదు మీరు మరొకచోటకు తీసుకెళ్లండి అంటూ ఉచిత సలహాలు ఇస్తున్నా డు. సదరు చిన్నపిల్లల డాక్టర్ సాయంత్రం నాలుగు గంటల వరకు విధుల్లో ఉండవలసినప్పటికీ మధ్యాహ్నం 12 గంటలకే ఇంటికి వెళుతున్నా సంబంధిత అధికారులు ఆయనపై చర్యలు తీసుకోకపో వడం విచారకరం. కాన్పుయిన పిల్లలకు ఏదేని ఇబ్బంది ఎదురైన పక్షంలో కావాల్సిన ఐసియు సౌకర్యం లేకపోవడంతో ఇదే అదునుగా భావించి ఇక్కడ ఉంటున్న డాక్టర్లు ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని తరచూ ఆసుపత్రిని సందర్శి స్తున్న సమయంలో సిబ్బంది ఆసుపత్రికి సంబంధించిన ఎలాంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం లేదు. దీంతో ఎక్కడి సమస్యలు అక్కడే కొట్టిమిట్టాడుతున్నాయి. ఇప్పటికైనా శాసనసభ్యులు స్థానిక నాయకులు ద్వారా సమస్యలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆసుపత్రికి కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ డాక్టర్లు సక్రమంగా విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

రోగులకు సకాలంలో సేవలు అందిస్తున్నాం - వైద్యాధికారి డాక్టర్ అరుణ : ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సదుపాయాలు అందిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ అరుణ వివరణ ఇచ్చారు. ఆసుపత్రికి ఇంకా కొన్ని మౌలిక సదుపాయాలు కావాల్సి ఉందని ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని శాసనసభ్యులు పులివర్తి నాని చొరవతో తొందరలో అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వస్తా యని తెలిపారు. వైద్యులు సకాలంలో విధులకు హాజరయ్యి పేదలకు వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకొంటామని తెలిపారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పి పెట్టిన వారిని..

వెంటనే అరెస్ట్ చేయాలి

విశాలాంధ్ర - పుత్తూరు : గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం దేవలం పేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ద్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి.. అంబేద్కర్ ట్రస్ట్ భవన్ కార్యదర్శి అపరంజి,కోశాధికారి కుప్పయ్య , రిటైర్డ్ డిస్ట్రిక్ట్ జడ్జి దొరసాని,సిపిఐ పార్టీ పుత్తూరు మండల కార్యదర్శి డి మహేష్ డిమాండ్ చేశారు రాష్ట్రంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కే రక్షణ లేదు..కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహిళలకు , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల రాష్ట్ర ప్రజలకు రక్షణ కరువైంది. అంబేద్కర్ విగ్రహం నికి నిప్పు పెట్టిన దుండగులను వదిలే ప్రసక్తే లేదు చట్టం ముందు దోషిగా నిలబెట్టి కఠినంగా శిక్షించేందుకు పోలీసు లు సహకరించాలి.ఈరోజు జరిగిన ఘటన సామాన్య ప్రజలకు సైతం రక్షణ లేకుండా భయభ్రాంతులను గురి చేస్తున్నది..రెండు రోజుల క్రితం చిత్తూరులో బాలికపై అత్యాచార ఘటన మరవక ముందే మళ్లీ జిల్లాలో ఏదో ఒక ఘటన.నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతాం అని ఈ కార్యక్రమ ంలో సుబ్రమణ్యం, డాక్టర్ రాజేంద్ర, మావిల్లయ్య, ఎలుమలై ,గుర్రప్ప వేణు,మూర్తి,చెల్లయ్య,సెల్వం,దశరథం,జైపాల్,సన్మానం, కాశి, నవీన్ తదితరులు పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై ..

వెంటనే చర్యలు తీసుకోవాలి

- ఉమ్మడి జిల్లా క్రియాశీలక కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ డిమాండ్

విశాలాంధ్ర - పుత్తూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాన్ని కాల్చిన వారిపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం డిమాండ్ చేశారు. చిత్తూరు జిల్లా గంగాధరం నెల్లూరు నియోజకవర్గం, వెదరుకుప్పం మండలం, దేవళం పేటలో గుర్తు తెలియని వ్యక్తులు అంబేడ్కర్ విగ్రహంను కాల్చడం అమానుషమైన చర్యగా ఆయన పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్, ఎస్.పీ, ఉన్నతాధికారులు వెంటనే అంబేడ్కర్ విగ్రహాన్ని పునః ప్రతిష్టించాలని, అలాగే దీనికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మండల కన్వీనర్ సౌరకాయలు రాష్ట్ర విభాగ వాణిజ్య శాఖ కార్యదర్శి అన్నదొరై మండల ఉపాధ్యక్షులు ఎంపీటీసీలు సర్పంచులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతిక శిక్షణకు ముందడుగు

- తిరుపతి నైలెట్ ప్రారంభోత్సవంలో ఎంపీ గురుమూర్తి

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతిలో నేషనల్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ "నైలెట్" కేంద్రం ప్రారంభమైంది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్ వర్చువల్ విధానంలో ఈ కేంద్రాన్ని ప్రారంభించగా, తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పాల్గొన్నారు. ప్రస్తుతం వేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాంగణంలో తాత్కాలిక భవనంలో ప్రారంభమైన నైలెట్ కేంద్రం ద్వారా యువతకు ఆధునిక ఐటీ టెక్నాలజీతో పాటు ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. ఈ కేంద్రం స్థాపన కోసం ఎంపీ గురుమూర్తి నిరంతరం కృషి చేస్తూ, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం సాధించడంలో కీలక పాత్ర పోషించారు.నైలెట్ ఆవిర్భావం తిరుపతిలో సాంకేతిక శిక్షణకు కొత్త మలుపని ఎంపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. నైలెట్లో ఐటీ సంబంధిత శిక్షణతో పాటు వెబ్ డిజైనింగ్, పీసీ హార్డ్వేర్ - నెట్వర్కింగ్, ఆఫీస్ ఆటోమేషన్, అకౌంటింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ వంటి షార్ట్టర్మ్ కోర్సులు అందించనున్నారు. అదనంగా, ఎంబీడెడ్ సిస్టమ్ డిజైన్, సైబర్ సెక్యూరిటీ, సైబర్ ఫోరెన్సిక్స్, సెమికండక్టర్ డిజైన్, డేటా అనలిటిక్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక రంగాల్లోనూ శిక్షణ లభించనుంది. నైలెట్ కేంద్రం వల్ల తిరుపతి యువతకు దేశవ్యాప్తంగా ఉన్నత స్థాయి ఉపాధి అవకాశాలు కలుగుతాయని ఎంపీ గురుమూర్తి ఆశాభావం వ్యక్తం చేశారు.

ఘనంగా అంజూరు శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా నివాసం వద్ద మిత్రులు పార్టీ నాయకులు యూనియన్ సంఘాల నాయకులు అంజూరు తారక శ్రీనివాసులు గారిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన. ముందుగా తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయు లింగేశ్వర స్వామి వారి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయ అధికారులు శేష వస్త్రముతో సత్కరించి స్వామి అమ్మ వాళ్ళ తీర్థ ప్రసాదం అందజేశారు.అంజూరు తారక శ్రీనివాసులు నివాసం వద్ద ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, టైలర్స్ అసోసియేషన్ బలిజ సంఘం నాయకులు ఆధ్వర్యంలో భారీ జన్మదిన కేకు కట్టసి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్సీపి యూత్ సురా సురేష్, ఉత్తరాది శరవణ కుమార్,ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా బియ్యపు మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అంజూరు తారక శ్రీనివాసులు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉన్నం వాసుదేవ నాయుడు, ఉన్నాం నిర్మల,డాక్టర్ యశ్వంత్ రెడ్డి,కోవి చంద్రయ్య నాయుడు, వయ్యాల కృష్ణారెడ్డి,కొత్తపాటి శ్రీనివాసులు రెడ్డి, చంద్ర రాజు, పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, ఫటాన్ ఫరీద్,గోర, లీలా కుమార్, పసుల కృష్ణయ్య, మొగరాల గణేష్, సెన్నీరు కుప్పం శేఖర్, పత్తి మణి సాధన మున్నా రాయల్, బుల్లెట్ జయశ్యామ్, బాల్ శెట్టి విజయ్ శేఖర్, డాక్టర్ శంకర్, మునికిష్టారెడ్డి, ఆర్కాట్ శేఖర్, ఆర్కాట్ ముత్తు, పూడి రవికుమార్, చింతామణి పాండు, లక్ష్మీపతి, కొండూరు నంద, భాస్కర్ ముదిరాజ్, గంగాధరణ్ణ , పాలమంగళం రవి, వల్లం గోపి, ఆర్కాడ్ శంకర్, పెరుమాళ్ చౌదరి, శంకర్, ఏపీఎస్ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు నరసింహులు, అశోక్ కుమార్, రోశయ్య, పట్టాభి, ఉదయ్ కుమార్, రామకృష్ణ, శ్రీనివాసులు, సునీల్ కుమార్, సుధాకర్, మైనార్టీ సెల్ నాయకులు మహబూబ్ బాషా, గఫూర్,ఫజల్, ఆరిఫ్, జీలానీ, సాగిరాభి , సాదిక్ బాషా,ఫిరోజ్ ,బావాజీ, షాకీర్, యాకూబ్, సాగర్ బి, షర్మిల ఠాగూర్, షఫీ, టైలర్స్ అసోసియేషన్ నాయకులు, చాంద్ భాష, ఆవుపాటి శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, కోటి, జుర్రుల, రాజా,నాగేంద్ర, పవిత్ర, తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి భక్తుల విరాళాలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి పలువురు భక్తులు విరాళాలు అందజేశారు. అందులో భాగంగా గురువారం తిరుపతికి చెందిన తుపాకుల రమేష్ దంపతులు రూ.25,116, శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన రెబ్బ సునీల్‌కుమార్ రూ.50వేలు విరాళం అందజే శారు. ఈ సొమ్మును ఆలయ ఈవో బాపిరెడ్డి స్వీకరించి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. వారికి స్వామి అమ్మవార్ల దర్శన ఏర్పాట్లు చేశారు. వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సాయినాధును పుణ్య తిథి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని చెన్నైరోడ్డులో వెలసిన శ్రీషిరిడీ సాయిబాబా 108 పుణ్యతిథి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిబాబాను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. మధ్యాహ్నాం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. నిర్వాహకులు వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

చెక్ పోస్టులో ఆకస్మిక తనికీ

విశాలాంధ్ర - కుప్పం : ఎ.ఎం.సి చెక్ పోస్టులను చైర్మన్ జి.ఎం రాజు ఆకస్మిక తనికీ చేశారు. మట్టం చెక్ పోస్టుకు వెళ్లి తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. వాహనదా రులకు, మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు తరలించే రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా డ్యూటీ చేయాలని సిబ్బందికి చెప్పారు. సిఎం చంద్రబాబు నాయు డు ఎపుడు రైతుల పక్షపాతి అని వాహనదారులకు, రైతులకు ఏమైనా ఇబ్బందులు గురిచేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

కొత్త మారి కుప్పం గిరిజనుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఐ

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు మండలం లోని కొత్త మారికుప్పం గిరిజనులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని శుక్రవారం సిపిఐ ఆధ్వ ర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట గిరిజనులు ధర్నా చేశారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు ఆంబాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ ఇంటి స్థలాల కోసం గిరిజనులు పోరాడుతున్న అధికారుల్లో స్పందన కరువైందన్నారు. ఇంటి స్థలాలు లేకపోవడంతో ఒకే ఇంట్లో రెండు గిరిజన కుటుంబాలు నివసించే దుస్థితి వచ్చింద న్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధి కారంలో రాగానే పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలాలు ఇస్తామని చెబుతున్న కార్యరూపం దాల్చలేదన్నారు.ఈ నేపథ్యంలో కొత్తమారి కుప్పం గిరిజన కుటుంబాలు ఇబ్బందులు వర్ణనాతీతంగా మారిందన్నారు. పైగా స్థలాల కోసం పలుమార్లు గిరిజనులు రెవెన్యూ అది కారులకు వినతులు సమర్పిస్తున్న ప్రయోజ నం లేకపోయిందని ఆయన ఆరోపిం చారు.తదనంతరం ఇంటి స్థలాలు మంజూరు చేయాలంటూ గిరిజ నులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్ రాజశేఖర్‌ను సిపిఐ నాయకుడు చిన్ని రాజ్ గిరిజను లతో కలిసి వినతి పత్రం సమర్పిం చారు.దీనిపై తహసిల్దార్ రాజశేఖర్ స్పంది స్తూ అన్యాక్రాంతమైన భూములపై విచారణ జరిపి అర్హులైన వారికి ఇంటి పట్టా లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ధనుంజయులు శెట్టి,సప్న, ధనుంజయులు, పాపయ్య సప్న,తదితరులు పాల్గొన్నారు.

రుణాలు మంజూరులో వివక్ష

ఆవేదన చెందుతున్న రైతులు

విశాలాంధ్ర- తొట్టంబేడు: తొట్టంబేడు మండలం తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో రుణాలు మంజూరులో వివక్ష చూపుతున్నారు. ఈ సంఘంలో రైతులకు రుణాలు ఇవ్వకుండా... రాజస్దాన్ నుంచి వచ్చి వడ్డీ వ్యాపారం చేసే సేఠ్ లకు రుణాలు ఇస్తున్నారు. ఇలా చేయడం వలన నిజమైన రుణ గ్రహీతలైన రైతులు పూర్తిగా నష్టపోతున్నారు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... తొట్టంబేడు మండల పరిధిలో తంగేళ్లపాళెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఉంది. ఈ పీఏసీఎస్ నుంచి రైతులకు పంట రుణాలు ఇవ్వాలి. ఇందుకోసం రైతులు పూచీగా వ్యవసాయ భూమి పట్టాదారు పాసుపుస్తకాలు లేదా బంగారు పెట్టాల్సి ఉంటుంది. ఇక్కడ తక్కువ వడ్డీ ఉంటుండంతో చాలా మంది రైతులు పంట రుణాల కోసం ఇక్కడకు వస్తుంటారు. అయితే ఇక్కడ పని చేసే ఓ అధికారి ఇటీవల కొంతకాలంగా రైతులకు రుణాలు ఇవ్వకుండా... వడ్డీ వ్యాపారం చేసుకునే రాజస్థాన్ సేఠ్ లకు ఇస్తున్నారు. పంట రుణం కోసం రైతులు బంగారు తాకట్టు పెడితే గ్రాముకు రూ.6,100 మాత్రమే రుణం ఇస్తున్నారు. అదే రాజస్థాన్ వ్యాపారులకు గ్రాము బంగారుకు రూ.7వేలు రుణం ఇస్తున్నారు. అదీ కొద్ది మంది రైతులకు మాత్రమే రుణసాయం చేస్తున్నారు. అదే సేఠ్ లు విషయానికి వస్తే... ఎంతమంది వచ్చి అడిగినా రుణాలు ఇస్తున్నారు. రాజస్థాన్ వ్యాపారులు కమీషన్లు ఇస్తున్నందునే.... ఇక్కడి అధికారులు ఇలా చేస్తున్నారనే విమర్శ ఉంది. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి తంగేళ్లపాళెం పీఏసీఎస్ అధికారుల తీరుపై విచారణ జరిపి... రైతులకు న్యాయం చేయాల్సి ఉంది.

శ్రీ సత్యసాయి బాబా స్వర్ణోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి పట్టణం కొత్తపేట బ్రాహ్మణ వీధిలోని శ్రీ సత్యసాయి బాబా స్వర్ణోత్సవ వేడుకలలో శాసనసభ్యులు పులివర్తి నాని సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి టీటీడీ బోర్డు మెంబర్ వనపాక లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పునః నిర్మించిన శ్రీ సత్యసాయి మందిరాన్ని ఎమ్మెల్యే పులివర్తి నాని మరియు పులివర్తి సుధా రెడ్డి ప్రారంభించారు. ఆలయం పునర్నిర్మాణం పూర్తయిన సందర్భంగా శ్రీ సత్యసాయి సేవా సమితి వైభవంగా వేడుకలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కూటమి నాయ కులు, కార్యకర్తలు, సత్యసాయి సేవా సమితి సభ్యులు మరియు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

గ్రామసభల నిర్వహణతో గ్రామాల అభివృద్ధి

- రెడ్డివారి గురువారెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: గ్రామసభల నిర్వహణతో గ్రామాల అభివృద్ధి చేసుకోవచ్చని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిరెడ్డివారి గుర వారెడ్డి అన్నారు. ఏర్పేడు మండలం బండారుపల్లిలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొన్నా. ఆయన మాట్లాడుతూ ప్రజలతో గ్రామసభలు నిర్వహిస్తున్న జవాబు దారీ ప్రభుత్వం అని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు గ్రామాల అభి వృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారనానరు. ఈ గ్రామ సభల ద్వారా సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుని అభివృద్ధి చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

కామరాజర్‌కు నివాళులు

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని డా. కామరాజర్ వారి సంక్షేమ సంఘం కార్యాలయంలో భారతరత్న, తమిళనాడు దివంగత మాజీ సీఎం డా.కే. కామరాజర్ 50వ వర్ధంతి వేడుకలను గురువారం నాడార్ సంఘస్తులు నిరాడంబరంగా నిర్వహించారు. చిత్తూరు జిల్లా నాడార్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర, జిల్లా నాడార్ అధ్యక్షులు ఉదయ సూరియన్, జిల్లా ముఖ్య కార్యదర్శి మునీశ్వరన్, కోశాధికారి సెల్వ కుమార్ ఆధ్వర్యంలో డా. కామరాజర్ చిత్రపటానికి పూలమాలవేసి కన్నీటి నివాళులు అర్పించారు. తమిళనాడు రాష్ట్రంతో పాటు దక్షిణ భారతదేశనికి విద్యతో వెలుగును నింపి అజ్ఞానాన్ని పారద్రోలిన అనంత జ్ఞాని, మహనీయుడు, స్వాతంత్ర సమరయోధుడు దివంగత సీఎం డా. కామరాజర్ అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాడార్ అధ్యక్షులు ఉదయ సూరియన్ మాట్లాడుతూ.. కామరాజర్ గా ప్రసిద్ధి చెందిన కుమారస్వామి కామరాజ్ (15 జూలై 1903 - 2 అక్టోబర్ 1975) ఒక భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయవేత్త మరియు రాజనీతిజ్ఞుడు, 1954 ఏప్రిల్ 13 నుండి 1963 అక్టోబర్ 2 వరకు మద్రాసు ముఖ్యమంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు, దీని కారణంగా ఆయన 1945 వరకు 3 సంవత్సరాలు జైలు శిక్ష

అనుభవించారు. భారత స్వాతంత్ర్యం తర్వాత, కామరాజ్ 1952 నుండి 1954 వరకు లోక్‌సభలో పార్లమెంటు సభ్యుడిగా పనిచేశారు, తరువాత 1954 ఏప్రిల్‌లో మద్రాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి అయ్యారు. 1960లో కామరాజ్ పేద పిల్లలకు మాధ్యమిక పాఠశాల స్థాయి వరకు ఉచిత విద్యను అందిస్తామని ప్రకటించారు. తమిళనాడులో ప్రాథమిక పాఠశాల లేని గ్రామం లేదని ఆయన గ్రహించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి కూడా ఆయన ప్రయత్నాలు చేశారని తెలిపారు. అలాంటి ఓ గొప్ప మహనీయుడు భారతదేశానికి భౌతికంగా దూరమై 50 ఏళ్లు అవుతోందని అలాంటి గొప్ప మేధావి 50వ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకోవడం మా పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ సందర్భంగా పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాడర్ రాష్ట్ర అధ్యక్షులు ఉదయ సూరియన్‌తో పాటు నాయకులు మునస్వామి, తంగవేలు, సెల్వం, ముత్తు, నాడార్ కుటుంబ సభ్యులు కన్నీటి నివాళులర్పించారు.

అంబేడ్కర్ విగ్రహ దహనం ఘటనపై ఎంపీ ఆగ్రహం

- జాతీయ ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు

విశాలాంధ్ర - చిత్తూరు : చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో అక్టోబర్ 2న గుర్తు తెలియని వ్యక్తులు డా. బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని బహిరంగంగా దహనం చేసిన ఘటనపై తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తక్షణమే విచారణ జరిపి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జాతీయ ఎస్సీ కమిషన్ ఫిర్యాదు చేసారు."ఇది కేవలం విగ్రహ ధ్వంసం మాత్రమే కాదు, దళితుల గౌరవం, ఆత్మగౌరవం, రాజ్యాంగ హక్కులపై నేరుగా దాడి" అని ఎంపీ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామస్తులు తమ సొంత కృషితో, ఆర్థిక సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని ధ్వంసం చేయడం దళిత సమాజానికి తీవ్ర ఆవేదన కలిగించిందని అన్నారు. ఈ ఘటనకు ముందే కొంతమంది రాజకీయ నాయకులు విగ్రహ స్థలంపై అభ్యంతరాలు వ్యక్తం చేసి, తొలగించాలని హెచ్చరించారని ఆయన ప్రస్తావించారు.ఇలాంటి సంఘటనలు ఆంధ్రప్రదేశ్‌లో పదేపదే చోటు చేసుకోవడం ఆందోళనకరమని, డా. అంబేడ్కర్ విగ్రహాలపై దాడులు అణగారిన వర్గాల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఎంపీ గురుమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటనపై ఎస్సీ కమిషన్ సుమోటోగా తీసుకుని, పక్షపాతం లేకుండా సమగ్ర విచారణ జరిపి, నిందితులను శిక్షించడమే కాకుండా ధ్వంసమైన విగ్రహాన్ని తిరిగి నిర్మించాలని ఎంపీ గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటన దళితుల గౌరవాన్ని అవమానపరచడమే కాక ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన లేఖలో స్పష్టం చేశారు.

విజయదశమికి 200 మందికి అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని ద్రౌపతి సమేత ధర్మరాజుల స్వామి ఆలయం వద్ద విజయదశమి పురస్కరించుకొని ఆలయములో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం వై దామోదరం రాయల్ మోడల్ పాఠశాల హెచ్ఎం, వై సుమంత రాయల్, వారి కుటుంబం ఆధ్వర్యంలో 200 మందికి భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రవి యాదవ్, ఉప కోశాధికారి సాయి రాయల్ భక్తులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను శిక్షించాలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను కఠినంగా శిక్షించాలని తోటి మండల తెలుగు యువత అధ్యక్షుడు మురళీమోహన్ , మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, పొద్దుటూరు రాజాలు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వెదురుకుప్ప మండలం దేవాలయం పేట లోనే అంబేద్కర్ విగ్రహాని గుర్తుతెలియని దుండగులు పట్టించడం చాలా దారుణం అన్నారు. నిప్పు అంటించిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాతను ఇలా చేయడం దురదృష్టకరమన్నారు. దీనిపై విచారించి తక్షణమే వారి అరెస్టు చేయాలన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో శుభ్రత, పచ్చదనం

- అపోలో విద్యార్థుల స్వచ్ఛతే సేవ కార్యక్రమం

విశాలాంధ్ర - చిత్తూరు : స్వచ్ఛతే సేవా కార్యక్రమాల భాగంగా ది అపోలో యూనివర్సిటీ ఆధ్వర్యంలో క్లీనింగ్ - ప్లాంటేషన్ డ్రైవ్ శుక్రవారం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతురాజు మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ది అపోలో యూనివర్సిటీ, అపోలో మెడికల్ కాలేజ్, అపోలో నర్సింగ్ కాలేజ్‌కి చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో విస్తృత స్థాయిలో పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టారు. ఉదయం నుంచే ఉత్సాహంగా పాల్గొన్న వాలంటీర్లు ఆసుపత్రి పరిసరాల్లో చెత్తను, కలుపు మొక్కలను తొలగించి, పరిసరాలను శుభ్రం చేశారు. ఆ తర్వాత పర్యావరణ సౌందర్యాన్ని పెంచే లక్ష్యంతో పలు కరాల మొక్కలు నాటారు.విద్యార్థులు సమాజానికి సేవ చేయాలనే భావంతో ముందుకు వచ్చి, ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రతను కాపాడే దిశగా కృషి చేశారు. ఒకే రోజు 100 మందికి పైగా వాలంటీర్లు వివిధ విభాగాల నుండి సమిష్టిగా పాల్గొన్నారు. వారిచే చేపట్టిన శుభ్రతా పనులు ఆసుపత్రి వాతావరణాన్ని మార్చేసి, రోగులు, బంధువులు, స్థానికులకు ఒక కొత్త ఉత్తేజాన్ని కలిగించాయి.ఈ సందర్భంగా వాలంటీర్లు "స్వచ్ఛమైన పరిసరాలే ఆరోగ్యానికి బాట" అని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ పరిశుభ్రతా కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ హేమాద్రిరెడ్డి, నర్సింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ లీలావతి, ఎఐఎంఎస్ఆర్ ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్ హేమంత్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నయనానందకరం హర్షిత సూర్యకుమార్ నృత్య ప్రదర్శన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: పట్టణంలోని బహదూరుపేట కన్యకాపరమేశ్వరి ఆలయంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకుని గుర వారం ప్రదర్శించిన హర్షిత సూర్యకుమార్ నృత్యప్రదర్శన అలరించింది. బో సంబో, దుర్గా కవిత్వం, శ్రీచక్ర రాజ సిహాసనేశ్వరి వంటి గీతాలకు భరత నాట్య ప్రదర్శన చేసింది. ఆలయ కమిటీ నిర్వాహకులు హర్షిత సూర్యకుమార్ను అభినందించి జ్ఞాపిక అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే కార్మికులకు జీతాలు పెంచి ఉద్యోగ భద్రత కల్పించాలి

ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర - కార్వేటినగరం: చిత్తూరు ఏఐటీయూసీ కార్యాల యంలో మధ్యాహ్న భోజన కార్మికుల విస్తృత స్థాయి సమావేశం ఎఐటియుసి ఆధ్వర్యంలో జిల్లా నాయకురాలు జయలక్ష్మి అధ్యక్షతన ధర్నా కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు పాల్గొని మాట్లాడుతూ ఈరోజు మధ్యాహ్న భోజనం కార్మికులు స్కూల్ పిల్లలకు వంట చేసి పెడుతూ కనీసం రోజుకు వంద రూపాయలు వేతనంతో వాళ్ల కుటుంబాలు ఏ విధంగా పోషించాలని అన్నారు ఈరోజు నిత్యావసర ధరలో రోజురోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ బిల్లులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ రోజు మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని చెబుతున్నప్పటికీ ఇప్పటివరకు వారికి ఉద్యోగ భద్రత కానీ వేతనాలు పెంచడం కానీ గుర్తింపు కార్డులు ఇవ్వడం గానీ కనీసం గ్రాజువిటీ కూడా అమలు చేయకపోవడం బాధాకరమైన విషయం. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మధ్యాహ్నం భోజనం కార్మికులకు వేతనాలు పెంచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటానికి సంసిద్ధం కావాలని పిలుపునివ్వడం జరిగింది. అనంతరం నూతన కమిటీని ఏర్పాటు జరిగింది. చిత్తూరు జిల్లా మధ్యాహ్నం భోజన పథకం యూనియన్ జిల్లా అధ్యక్షురాలుగా రేష్మ (కార్వేటి నగర్) జిల్లా కార్యదర్శిగా రమాదేవి (చిత్తూరు) జయలక్ష్మి (చిత్తూరు) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పరిమళ (విజయపురం) డిప్యూటీ జనరల్ సెక్రటరీగా మరి కోశాధికారిగా మనిమేగల (చిత్తూరు) సహాయ కార్యదర్శులుగా మల్లీశ్వరి లత స్వప్న ఉపా ధ్యక్షులుగా రాజేశ్వరి లక్ష్మి సెల్వీ కమిటీ సభ్యులుగా కుప్పమ్మ మంజుల వనిత వేణి అరుణ మొత్తం 25 మందితో జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లాలో ఉన్న మధ్యాహ్న భోజన కార్మి కుల సమస్యల పైన నూతన కమిటీ వారి సమస్యలు పరిష్కారా నికి ముందుండాలని కొత్త నాయకత్వాన్ని అభినందిస్తూ మీరు చేయి పోరాటాలకు ఏఐటీయూసీ జిల్లా సమితి పూర్తి సహకారం అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు నాగ రాజు, స్కూల్ ఆయమ్మల జిల్లా కార్యదర్శి జయకుమారీ గ్రీన్ అం బాసిడర్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గోవింద్ స్వామి, మహిళా సంఘం కార్యదర్శి విజయ్ గౌరి ఏఐటీయూసీ నాయకు లు రఘు మోహన్ బాలాజీ మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అలంకారంలో అమ్మవారు

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోనే డేరా కండి గ గ్రామంలో విజయదశమి రోజు రాజరాజేశ్వరి అలంకారంతో మేల తాళాల మధ్య నై నేరమ్మ ను విద్యుత్తు కాంతి దీపాలతో పురవీధుల్లో అమ్మవారిని ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కర్పూర హారతులు పట్టారు. ఈ కార్యక్రమంలో అన్న మార్ కొండయ్య ఏఎస్ఐ శాంతి దంపతులు, ఆముదాల మురళి సుగుణ దంపతులు, అలాగే బొబ్బిలి రెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అమ్మవారితీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేష్, లోకేష్, బాలకృష్ణ, సాయి కృష్ణ, గోవిందరాజులు, ఆలయ ధర్మకర్త బి ఆనందుడు, కార్య నిర్వాహకులు డి ప్రకాష్, కే భాస్కర్, వాసు, వెంకటేష్, ఎం సుబ్రహ్మణ్యం, ఆర్ మోహన్ రెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముఖ ఆధారిత ఐడీ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు: జీడీ నెల్లూరు మండలంలోని వరత్తూరు పంచాయతీ కాళేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పాఠశాల పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ముఖ ఆధారిత ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దనుంజయ్ నాయుడు, ఏకాంబర రెడ్డి, ఉమాపతి కె, చంద్రశేఖర్ రెడ్డి, చందు, పాఠశాల కమిటీ అధ్యక్షుడు నరేష్, సురేష్, ప్రధానోపాధ్యాయులు తంగరాజ్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఈ ముఖ ఆధారిత ఐడీ కార్డులు విద్యార్థుల గుర్తింపు, భవిష్యత్తు అవసరాలకు ఎంతో మేలుచేస్తాయని వివరించారు. అలాగే పూర్వ విద్యార్థులు కూడా పాల్గొని, ప్రస్తుత విద్యార్థులను ప్రోత్సహించారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

శ్రీవారి సన్నిధి వినాయక ఆటో స్టాండ్ కార్మికులు ఏఐటియుసిలో చేరిక

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో శ్రీవారి సన్నిధి వినాయక ఆటో స్టాండ్ కార్మికులు ఏఐటియుసిలు చేరడం జరిగింది విజయదశమి పండుగ సందర్భంగా ఆటో కార్మికులందరూ కలిసి స్టాండ్ నందు ఏఐటియుసి శ్రీవారి సన్నిధి ఆటో కార్మికుల స్టాండ్ ను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఆటో కార్మికులు ఏఐటియుసి లో చేరుతున్న సందర్భంగా కండువాలు కప్పి ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవి సాధార ణంగా స్వాగతం పలికారు.తర్వాత బోర్డును ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఎన్ డి. రవి మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటియుసి అనుబంధ కార్మిక సంఘమైన ఆటో వర్కర్స్ యూనియన్ పెద్దయుతున రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలను నిర్వహిస్తూ కార్మికులందరినీ ఐక్యపరచడంలో ఏఐటియుసి కీలక పాత్ర పోషిస్తుందని అందు లో చేరుతున్న మీ అందరినీ సాధనంగా స్వాగతం పలుకుతుం దని ఆటో కార్మికులను నాయకులుగా తయారుచేసి ఏఐటియుసి నాయకులుగా భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు అభివృద్ధి చేయడం ఏఐటియుసిపి మాత్రమే సాధ్యమని ఆయన అన్నారు. తిరుపతి నగరంలో ఆటో కార్మికులు అనేక ఇబ్బందులు పడుతు న్నారని రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిన తర్వాత కార్మికుల ఉపాధి దెబ్బతిన్నదని అందుకు సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేసి 50 సంవత్సరముల వయసు నిండిన ప్రతి ఒక్కరికి కనీసం పదివేల రూపాయల పింఛన్ సౌకర్యం ఉండే విధంగా ఈఎస్ఐ సంక్షేమ చట్టం ద్వారా చదువుకున్న పిల్లలకు పెళ్లిళ్లకు ప్రసవాలకు ఉండేవిధంగా భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టం సలహాలు ఆటో కార్మికులకు సంక్షేమ చట్టాన్ని ఏర్పాటు చేయాలని పోరాడుతున్నామని అందులో మీరంతా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు .ఇంకా ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ తిరుపతి నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సురేష్ వెంకటేష్ ఏఐటియుసి నగర కోశాధికారి శ్రీనివాసులు రమేష్ శ్రీవారి సన్నిధి వినాయక ఆటో యూనియన్ నాయకులు వెంకటేష్ రెడ్డి యువరాజ్ చిరంజీవి ప్రతాప్‌రెడ్డి ప్రకాష్ యాదవ్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్న గౌరీ మెడికల్ కాలేజీ అడ్మిషన్లలో గందరగోళం

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు మండలం పరమేశ్వర మంగళంలో కొత్తగా ప్రారంభమైన అన్న గౌరీ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్లో శుక్రవారం తొలి సంవత్సరం ఎంబిబిఎస్ ప్రవేశాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందు తున్నారు. కౌన్సిలింగ్ సీట్ల కేటాయింపుకు సంబంధిం చిన వెబ్‌సైట్లు సాంకేతిక సమస్యల కారణంగా ఓపెన్ కాకపోవ దంతో విద్యార్థులు తర్జనభర్జనకు గురవుతున్నారు. ఇదే సమయంలో ఫీజులు చెల్లించాల్సిందిగా, ఇవాళ్టే చివరి తేదీగా కాలేజీ యాజమాన్యం ఆదేశాలు జారీ చేయడంతో గందరగోళ పరిస్థితి నెలకొంది. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి విద్యార్థులు చేరుకోవడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టమవుతోంది. ఈ అయోమయాన్ని తొలగించేలా కాలేజీ యాజమాన్యం స్పష్టమైన సమాచారం ఇవ్వాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

కురగొండలో ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ-ఓజిలి: మండలంలోని కురగొండ గ్రామంలో గురువారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సహర సంఘం అధ్యక్షులు డాక్టర్ అంకయ్య మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గంలో ఏదైనా సాధించవచ్చునని, భారతదేశానికి స్వాతంత్రం సాధించి మహాత్మా గాంధీ నిరూపించారన్నారు. అహింస అనే ఆయుధాన్ని ప్రపంచానికి మహాత్మా గాంధీ పరిచయం చేశారని ఆయన తెలియజేశారు. నేడు ప్రపంచ దేశాలు కూడా గాంధీ మార్గాన్ని అనుసరిస్తూ శాంతి చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాయని ఆయన తెలియజేశారు. అందుకే ఐక్యరాజ్యసమితి కూడా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన ప్రపంచ అహింస దినోత్సవం ప్రకటించిందన్నారు ఇది భారతీయులకు ఎంతో గర్వకారణం అని డాక్టర్ అంకయ్య పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు గాంధీ చూపిన అహింస మార్గములో పయనించడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించడం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పి రాధాకృష్ణారెడ్డి, వి నారాయణరెడ్డి, పి శ్రీనివాసులు రెడ్డి, గంగయ్య, కుంపటి నాగరాజు, బి రవి, మైలారి రాజేష్, మణి ,పద్మమ్మ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బివి రాఘవులును సత్కరించిన కె.వి చౌదరి

విశాలాంధ్ర-తిరుపతి: సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి బీవీ రాఘవులు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవి చౌదరి సత్కరించారు. తిరుపతిలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన బివి రాఘవులు ఓ ప్రైవేట్ హోటల్లో కె.వి చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పుష్పగుచ్చం ఇచ్చి సత్కరించడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన కె.వి చౌదరిని రాఘవులు అభినందించారు. వ్యాపారుల సమస్యలు పరిష్కరించడంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కందారపు మురళి, సిపిఎం జిల్లా కార్యదర్శి వి నాగరాజు ఉన్నారు.

కూపుచంద్రపేట భూ సమస్యలకు త్వరలో పరిష్కారం

చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం కూపుచంద్రపేటలో దశాబ్దాలుగా కొనసాగుతున్న భూసమస్యలు త్వరలోనే పరిష్కారం కాబోతున్నాయని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హామీ ఇచ్చారు. తిరుపతి రూరల్ మండలంలోని కూపుచంద్రపేట గ్రామంలో శుక్రవారం జరిగిన భూసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పాల్గొన్నారు. మహిళలు హారతులు పట్టి తిలకం దిద్దుతూ ఘనంగా స్వాగతం పలికారు.తిరుపతి ఆర్డీవో రామ్మోహన్‌తో కలిసి ఎమ్మెల్యే జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ యువగళం పాదయాత్ర సమయంలో మంత్రి నారా లోకేష్ దృష్టికి, అలాగే తిరుపతి పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి కూపుచంద్రపేట భూసమస్యను తీసుకెళ్లిన విషయాన్ని గుర్తుచేశారు.సీఎం వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌కు సమస్య పరిష్కారానికి ఆదేశాలు జారీ చేశారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలుకాలేదని విమర్శించిన పులివర్తి నాని, తాను ఇచ్చిన మాట ప్రకారం విడతలవారీగా అన్ని సమస్యలను పరిష్కరిస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల తహశీల్దార్ రామాంజుల నాయక్, రెవెన్యూ శాఖ అధికారులు, స్థానిక సర్పంచ్, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మూడవ విడత రీసర్వేపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలం లోని ఆత్మకూరు సచివాలయంలో శుక్రవారం మూడవ విడత రీ సర్వే కార్యక్రమం పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. తాసిల్దారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ అవగాహన సదస్సు ప్రధానంగా సర్వే టీం భూములు సర్వే చేసి వివరాలు నమోదు చేసేటప్పుడు రైతులు కూడా హాజరై వారి వివరాలు తెలియజేసి సరిచూసుకోవాలని సూచించారు. ఎలాంటి పొరపాటు లేకుండా సర్వేలో అన్ని వివరాలు తెలిపి సర్వే టీంకు సహకరించాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ గణేష్, వీఆర్వోలు ఫాతిమా, కుమార్, సర్పంచ్ జయచంద్ర రెడ్డి, పలువురు రైతులు పాల్గొన్నారు.

రైతు సంఘం మాజీ అధ్యక్షుడు మృతి

విశాలాంధ్ర-రామకుప్పం: మండల కేంద్రమైన మేజర్ గ్రామకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ రైతు సంఘం అధ్యక్షులు ఆర్. సీ. సుబ్బారెడ్డి గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం తెల్లవారు జామున తుదిశ్వాస విడిచారు విషయం తెలుసుకున్న ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు, మరియు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరమణ తదితరులు అక్కడికి చేరుకుని మృతదేహానికి ఘనంగా నివాళులర్పించి మృతుని కుటుంబ సభ్యు లకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడు తూ చాలా కాలం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు గా పనిచేసిన ఆయన రైతులకు చేసిన సేవలను కొనియాడారు అదేవిధంగా ఆయన లేని లోటు ఇటు పార్టీకి అటు వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని పేర్కొన్నారు కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, ఆనంద రెడ్డి, మరియు మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, రెస్కో వైస్ చైర్మన్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు సీతాపతి, మహ్మద్ రఫీ, ఆదిల్, చాంద్ బాషా, సురేష్ శంకరప్ప మరియు నియోజకవర్గ అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పాకాల: మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలందరూ సద్వినియో గం చేసుకోవాలని పాకాల ఎంపీ డీవో వాసుదేవరావు తెలిపారు. శు క్రవారం పాకాల మండల వ్యాప్తంగా అన్ని పంచాయతీ కేంద్రాలలో ఉపాధి హామీ పథకం పై గ్రామ సభలు నిర్వహించారు. వల్లివేడులో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభలో ఎంపీడీవో వాసుదేవరావు పాల్గొన్నారు. మొదటగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు , ఉపాధి కూలీలకు మేలు చేయాలనే సంకల్పంతో ఉపాధి హామీ పథకం ద్వారా అనేక పనులను కల్పించడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా అమలవుతున్న పనులను ప్రజలకు వివరించారు. ప్రజలందరూ వీటిపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇరం గారి పల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఉపాధి హామీ గ్రామ సభలో పాల్గొన్న ఉపాధి హామీ అడిషనల్ ప్రోగ్రాం అధికారిణి ఆశారాణి ఉపాధి హామీ పనుల గుర్తింపు, పనుల మంజూరు తదితర విషయాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్లు, ప్రజలు పాల్గొన్నారు.

ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు మురళి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో ముదిరాజు సేవా సంఘం మండలాధ్యక్షుడు,టిడిపి నాయకుడు మురళి (చికెన్ చిన్న) జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. జన్మదినాన్ని పురస్కరించుకుని గురు వారం రాత్రి పట్టణంలోని కుమ్మరిగుంట స్వగృహ ప్రాంగణంలో పలువురు టిడిపి నాయకులు, శ్రేయోభి లాషుల ఆనంద ఉత్సాహాల మధ్య మురళి జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటాయి. బాణాసంచా పేలుళ్ల మధ్య ముదిరాజ్ సేవా సంఘం మండలాధ్యక్షులు మురళి భారీ కేకును కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. తదనంతరం పలువురు టిడిపి నాయకులు ముదిరాజ్ సేవా సంఘం మండలాధ్యక్షుడు మురళికి సాలువ కప్పి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, షణ్ముఖం, బాలాజీ, శివకుమార్ నాయుడు, మాజీ సర్పంచ్ గోవిందస్వామి, ఎంపిటిసి బాలసుందరం రెడ్డి, సర్పంచులు రవి రెడ్డి, గోవిందస్వామి, రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు సునీల్ జైన్,టిడిపి నాయకులు, దిలీప్, దయ, గురు, నాగరత్న, శంకరయ్య, జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ పలువురు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

నూతన మున్సిపల్ సమావేశ మందిరం ప్రారంభం

విశాలాంధ్ర-గూడూరు: అన్ని వసతులతో మున్సిపల్ సమావేశ మందిరం ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా పట్టణంలో కోటి రూపాయల నిధులతో సీసీ రోడ్లు కాలువలు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్నామని త్వరలో పట్టణంలో రెండుపూటలా మంచినీరు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకుంటామని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయం మొదటి అంతస్తులో నూతనంగా నిర్మించిన సమావేశ మందిరం, ఇంజనీరింగ్ విభాగం గదిని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్, సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా ప్రారంభించారు. పారిశుద్ధ్య కార్మికులకు బహుమతులు అందజేశారు. అలాగే హాస్పటల్ రోడ్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్నప్పుడు చైర్మన్ రూమును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కోటి రూపాయలకు పైగా నిధులతో అనేక అభివృద్ధి పనులు శంకుస్థాపన చేస్తున్నామని త్వరలో పనులు పూర్తవుతాయని పేర్కొన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ సమావేశ మందరం, ఇంజనీరింగ్ రూమ్ ఏర్పడుతూ ప్రజలకు అధికారులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, పులిమి శ్రీనివాసులు, రహీం, మట్టం శ్రావణి రెడ్డి, కల్పన తదితరులు పాల్గొన్నారు.

బావిలోపడి వ్యక్తి మృతి



విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు పట్టణం చెన్నై మార్గంలోని భారత్ గ్యాస్ గోడౌన్ సమీపంలోనే చేత బావిలో పడి చెంచురామయ్య(45) మృతి చెందారు. ఎస్సై రామస్వామి కథనం మేరకు వివరాలు ఇలా. పట్టణంలోని బలిజ వీధిలో చెంచురామయ్య కుటుంబం నివసిస్తోంది. కుటుంబ కలతల వల్ల మనస్థాపానికి గురైన చెంచురామయ్య గురువారం రాత్రి భారత్ గ్యాస్ గోడౌన్కు సమీపంలో చేత బావిలో పద్దారు.ఈ నేపథ్యంలో శుక్రవారం ఉదయం పొలాల వద్దకు వెళ్లిన రైతులు కొందరు బావిలో తేలియాడుతున్న మృతదేహం కంటపడింది. ఈ క్రమంలో సమాచారాన్ని పోలీసులు అందించారు. పోలీసులు సంఘటన స్థలం చేరుకుని బావిలోని మృతదేహాన్ని వెలికి తీశారు.అయితే పట్టణంలోని బలిజ వీధిలో నివసిస్తున్న రామయ్య కుమారుడు చెంచురామయ్యగా మృతదేహాన్ని గుర్తించినట్టు ఈ సందర్భంగా ఎస్ఐ రామస్వామి చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.

ఘనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-తడ: తడ ప్రాథమిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వేనాటి శ్రీకాంత్ రెడ్డి శుక్రవా టీవీరం ప్రమాణ స్వీకారం చేశారు. సూళ్లూరుపేట శాసనసభ్యులు నెలవల విజయశ్రీ ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీకాంత్ రెడ్డి, మరియు బోర్డు సభ్యులు టి.రవి సుధాకర్ లను అభినందించారు. ఈ సందర్భంగా నెలవల విజయశ్రీ మాట్లాడుతూ టిడిపి పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి,పార్టీ బలోపేతానికి కృషి చేసిన కుటుంబంగా పేరొందిన వేనాటి పరంధామ రెడ్డి వారసుడైన వేనాటి శ్రీకాంత్ రెడ్డి నేడు తడ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమితులు అవడం సంతోష కరంగా ఉందని రైతులకు అండగా నిలిచి తన పదవికి గుర్తింపు తేవాలని రైతు బిడ్డగా రైతుల సమస్యలపై పూర్తి అవగాహన కలిగిఉన్న శ్రీకాంత్ ఏఎంసీ చైర్మన్ గా నియమితులు కావడం శుభపరిణామమని, ఆ పదవికి ఆయన వన్నె తెస్తారన్న విశ్వాసం తనకు పూర్తిగా ఉందన్నారు.రైతుల కష్ట సుఖాలు తెలిసిన వ్యక్తి అయిన శ్రీకాంత్ రెడ్డి రైతుల మేలు కొరకు వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తారని సభాముఖంగా తెలియజేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి హాజరైన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ గజమాలతో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ వేనాటి శ్రీకాంత్ రెడ్డి, బోర్డు సభ్యులు రవి సుధాకర్ లను అభినందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, కామిరెడ్డి మురళి రెడ్డి, బొమ్మన పలని, బొమ్మన శ్రీధర్, పూడి సెల్వం, బొమ్మన ఏకాంబరం, నీలగండం, జీవ, చెల్లయ్య, జయపాల్, తడ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారి సేవలో నగిరి ఎమ్మెల్యే

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని నగిరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయం నందు సూపరింటిడెంట్ రమేష్, ఏవీఎస్వో రాధాకృష్ణమూర్తి, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుబ్బరాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారి కుంకుమార్చన సేవలో పాల్గొన్న వారికి అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

మునికృష్ణారెడ్డికి సన్మానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం యువత అధ్యక్షులుగా ఎన్నికైన మల్లెంబాకం మునికృష్ణా రెడ్డిని శుక్రవారం శ్రీకాళహస్తి వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వయ్యాల కృష్ణారెడ్డిని సత్కరించి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపు కోసం యువతతో కలిసి పనిచేయాలని తెలిపారు. యువకుడు ఉత్సాహవంతుడు అందరినీ కలుపుకొని పోయే తత్వం పట్టుదల దీక్ష ఉన్న వ్యక్తికి పట్టణ యువత అధ్యక్షులుగా నియమించడం చాలా ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం పెద్దలు సూచనలతో యువతను కలుపుకొని వైఎస్ఆర్సిపి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండలం ఉపాధ్యక్షులు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పసల కిష్టయ్య శ్రీనివాసులు నాయుడు చందు తదితరులు పాల్గొన్నారు.

గోకులాలకు భూమి పూజ

విశాలాంధ్ర-పలమనేరు: పలమనేరు మండలం, కొలమాసన పల్లి పంచాయతీ, కూర్మాయి గ్రామంలో పశువుల కోసం ఉపాధి హామీ పథకం కింద మంజూరైన గోకులాలకు (షెడ్లు) తెలుగుదేశం నాయకులు భూమి పూజ చేసారు. గోకుల నిర్మాణాలు త్వరితగిన పూర్తి చేయాలని పాడి రైతులకు సూచించారు. బిల్లుల విషయంలో ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెండో విడుతలో పూర్తి స్థాయిలో పాడి రైతులకు షెడ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మునిరాజ్ తో పాటు మండల అధ్యక్షుడు నాగరాజ రెడ్డి, మండల కార్యదర్శి గణేష్, సీనియర్ నాయకులు వెంకటరత్నం, మాజీ సర్పంచ్లు సెల్వరాజు, హేమసుందరం, తెలుగు యువత నాయకులు వెంకటమునిరెడ్డి, నరేష్, వినోద్, వెంకటేష్, దేవేంద్ర, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

సత్యవేడులో రెండు ఇళ్లలో చోరీ

15 సవర్ల బంగారం,10 కిలోల వెండి అపహరణ



విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణంలోని కృష్ణయ్య శెట్టి వీధి,కోమటికుంట ప్రాంతంలోని రెండు ఇండ్లలో గురువారం రాత్రి చోరీ చోటుచేసుకుంది. ఇళ్లలోకి ప్రవేశించిన దుండగులు 15 సవర్ల బంగారం, 10 కిలోల వెండి వస్తువులు దోచుకుని వెళ్లారు.బాధితుల కథనం మేరకు వివరాలు. పట్టణంలోని కృష్ణయ్య శెట్టి వీధిలో పిడి కృష్ణమూర్తి శెట్టి కుటుంబం నివసిస్తోంది. అయితే ఇంటి యజమాని కృష్ణమూర్తి శెట్టి కుమారుడు నివసిస్తున్న అమెరికాకు మూడు నెలల క్రితం వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇంటికి తాళాలు వేసి కృష్ణమూర్తి శెట్టి వెళ్లడం జరిగింది. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని దుండగులు కొందరు ఇంటి బీగాలను రాడుతో పగలగొట్టి లోనికి వెళ్లి మొదటి అంతస్తులో నాలుగు బీరువాలను తెరచి అందులో దాచి ఉంచిన బంగారు వస్తువులు,వెండి వస్తువులను తీసుకొని గ్రౌండ్ ఫ్లోర్లో దిగి అక్కడ ఉన్న లాకర్లను పగలగొట్టి 60 వేల రూపాయల నగదు అపహరించుకొని వెళ్లారు. బంగారు వస్తువులలో మంగళ సూత్రం, ఉంగరాలు, చైను,కమ్మలు ఉండగా వెండి వస్తువులలో ప్లేట్స్, పూజా వస్తువులు,చెంబు,కాలిమెట్లు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. దీనిపై వేలి ముద్రల నిపుణులు సంఘనా స్థలం చేరుకొని బీరువాలు పైన లాకర్ల పైన వేలిముద్రలను సేకరించుకొని వెళ్లారు.ఇదే తరహాలో పట్టణంలోని కోమటి గుంట కాలనీలో నివసిస్తున్న ప్రసాద్ రావు కుమారుడు హరికృష్ణ ఇంటిలోకి దుండగులు ప్రవేశించి మూడు సవర్ల బంగారు వస్తువులను దోచుకుని వెళ్లారు.దీనిపై పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు.చోరీలపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్టు ఎస్సై రామస్వామి పేర్కొన్నారు.

చిత్తూరులో దళిత సంఘాలు నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం చిత్తూరు నగరంలో పలు దళిత సంఘాల నేతలు నిరసన చేపట్టారు. ఈ సంఘటనపై దళిత సంఘాలు తీవ్రంగా ఖండించాయి. అంబేద్కర్ అవమానం సహించం నిందితులను శిక్షించాలి దళితుల గౌరవం కాపాడాలి అంటూ నినాదాలు చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో చిత్తూరు నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ విగ్రహాలను అవమాన పరచడం దళిత సమాజాన్ని అవమానించడమేనని ఇటువంటి చర్యలను సహించబోమని, ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. విగ్రహాలపై తరచుగా జరుగుతున్న దాడులు బాధాకరమని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు కోమిట్ట ధనుంజయరావు, ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ ఐకే వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. మునస్వామి, నేషనల్ దళిత రైట్స్ ఫోరం జిల్లా అధ్యక్షులు వి. దామోదరం, డివిఎంసి మెంబర్ రాజకుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు రమేష్, వీరప్పన్, దళిత సంఘ నాయకులు పార్థసారథి, దేవా, నాగరాజ్, షణ్ముగం, తులసీరామ్ పాల్గొన్నారు.

ఎంపీ మిథున్ రెడ్డిని సత్కరించిన ఎంపిపి లతబాలాజీ

విశాలాంధ్ర-కార్వేటినగరం: రాజంపేట పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని వారి స్వగృహం నందు కార్వేటినగరం ఎంపీపీ ఆర్ లతబాలాజీ శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ పురంధర్, జిల్లా ఎస్ఎస్ఎల్ కార్యదర్శి గోపి సర్పంచులు ఆకుల గోపి లోకనాదం నాయుడు ఎంపీటీసీ మొరగయ్య ధనరాజు మండల కో ఆప్షన్ నెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ పట్టాభిరెడ్డి నాయకులు జేజేలు రెడ్డి రాజారెడ్డి మాజీ సర్పంచ్ మురగయ్య రాజారాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-చంద్రగిరి: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 7న నారావారిపల్లెకు రానున్న సందర్భంగా శాసనసభ్యులు పులివర్తి నాని అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తమ్ముడు స్వర్గీయ నారా రామ్మూర్తి నాయుడుకు 11వ నెల విస్తర కార్యక్రమం ఈనెల ఏడవ తేదీన నారావారిపల్లె లో జరగనున్నాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా నారావారిపల్లికి రానుండడంతో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ ఎస్పీ తో కలిసి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎ.రంగంపేట హై స్కూల్ వెనుక భాగంలో హెలిపాడ్ ను ఎస్పీతో కలిసి పరిశీలించారు. నారా రామ్మూర్తి నాయుడు ఘాట్ వద్ద జరుగుతున్న పనులను పరిశీలించి పలు సూచనలు చేసారు. కార్యక్రమానికి నారావారిపల్లి గ్రామానికి వచ్చే అభిమానులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ అంతరాయం లేకుండా, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు. విస్తర కార్యక్రమానికి వచ్చే ప్రజలకు భోజనం, త్రాగునీరు కొరత లేకుండా చూడాలని ఎంఎల్ఏ స్థానిక నాయకులకు తెలిపారు. గ్రామ పరిసరాలు మొత్తం, రోడ్డు ఇరువైపులా శానిటేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు.

జీఎస్టీ తగ్గింపుపై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-పెద్దపంజాణి: రైతుల అభివృద్ధి కొరకే వ్యవసాయ పనిముట్లు మరియు వ్యవసాయ సంబంధిత వస్తువులపై ఎన్ డి ఏ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించిందని ఎంపిపి రెడ్డప్ప మరియు పిఏసిఎస్ చైర్మన్ శ్రీరాములు సంయుక్తంగా తెలియజేశారు. మండల కేంద్రం లో మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి జాతీయ రహదారిపై ట్రాక్టర్స్ ర్యాలీ నిర్వహించారు. దారి పొడుగునా దుకాణదారులకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను పంపిణీ చేయడం జరిగింది. ఎంపీడీవో కేవన్ బాలాజీ వ్యవసాయ శాఖ అధికారిని హేమలత మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు వ్యవసాయ పనిముట్లు పరికరాలు కొనుగోలు చేసేటప్పుడు తగ్గిన జీఎస్టీ ని అనుసరించి ధరల వ్యత్యాసమును సరిచూసుకొని కొనుగోలు చేసుకోవాలని తెలిపారు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది సవరించిన జీఎస్టీల పై రైతులకు అవగాహన కల్పించి రైతులు మోసపోకుండా చైతన్య పరచాలని కోరారు కార్యక్రమంలో నాయకులు మురహరి రెడ్డి సుధాకర్ రెడ్డి ఆనంద లింగాపురం సర్పంచ్ రుద్ర మూర్తి పశు వైద్యాధికారిని వినీత ఉపాధి హామీ పథకం ఏపీఓ మురుగేషన్ ఏపిఎం నీరజ హౌసింగ్ ఏఈ శ్రీరామ్ ఐసిడిఎస్ సిడిపిఓ ఉమారాణి పెద్ద ఎత్తున రైతులు పంచాయతీ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీపై రైతుల ఆనంద ర్యాలీ

విశాలాంధ్ర–గుడిపాల: సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ పై విస్తృతం గా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని గుడిపాల ఎంపీడీవో పేర్కొన్నారు. శుక్రవారం గుడిపాల ఎంపీడీవో కార్యాలయ ఆవరణ నుండి ఎంపీడీవో జెండా ఊపి ట్రాక్టర్ ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు యంత్రాలపై జీఎస్టీ 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించడం వలన రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, మండల తెదేపా నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

గాంధీ జయంతి వేడుకలలో ఎమ్మెల్యే కురుగొండ్ల

విశాలాంధ్ర–వెంకటగిరి: జాతీపిత, మోహనదాస్ గాంధీ 156వ జయంతి కార్యక్రమంలో భాగంగా వెంకటగిరి పట్టణము లోని గ్రంధాలయము వద్ద గాంధీ విగ్రహానికి మరియు ఎంపీడీఓ కార్యాలయం నందు పూలమాలలు వేసి నివాళిలు అర్పించిన వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, ఛైర్మెన్, రాష్ట్ర చేనేత డైరెక్టర్, తిరుపతి పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి, నియోజకవర్గ బీజేపీ కన్వీనర్, మండల , రాష్ట్ర, నియోజకవర్గ అనుబంధ కమిటీ సభ్యులు, పట్టణ కమిటీ సభ్యులు, జనసేన పట్టణ అధ్యక్షులు, స్థానిక వార్డ్ కమిటీ సభ్యులు, తెలుగుదేశం, జనసేన మరియు బీజేపీ నాయకులు, కార్యకర్తలు,పట్టణ యువత, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ జీఎస్టీ పై ర్యాలీ

విశాలాంధ్ర–బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలంలో రైతుల ప్రయోజనార్థం జీఎస్టీ పన్నులు తగ్గింపు పై ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా ఈ రోజు అద్భుతమైన ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించబడింది. ఈ ర్యాలీ మండల కార్యాలయం నుండి ప్రారంభమై ఇండియన్ బ్యాంక్ సెంట్రల్ బస్టాండ్ వైపుగా పురవీధులలో తిరగడం జరిగినది. అనంతరం చెక్‌పోస్ట్ కూడలి వద్ద మానవహారం గా ఏర్పడి జీఎస్టీ పై మండల రైతులుహర్షాన్ని వ్యక్తం చేయడం జరిగినది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.ఆనందబాబు, తహసీల్దార్ ఎంఎస్ ప్రసన్నకుమార్, వ్యవసాయాధికారి గీతాకుమారి, టిడిపి మండల అధ్యక్షుడు కిషోర్ గౌడ్,మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం శెట్టి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ జె. శ్రీనివాసరావు, జీఎస్టీ అధికారి వై.యోగేంద్రనాయుడు, జీఎస్టీ సుబ్రహ్మణ్యం, ఏఇఒ కె. ఓంప్రకాశ్, కె.నరేంద్ర తదితరులు పాల్గొని రైతులకు జీఎస్టీ సంస్కరణలు మరియు పన్ను తగ్గింపు పై వివరణ ఇవ్వడం జరిగినది.

తుమ్మలగుంటలో వేడుకగా చక్రస్నాన ఘట్టం

విశాలాంధ్ర–తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో చివరి రోజున గురువారం ఉదయం శాస్త్రోక్తంగా చక్రస్నానం క్రతువుని నిర్వహించారు. ఈ క్రతువులో చక్రతాళ్వార్‌కు పుష్కరిణిలో పవిత్రస్నానం చేయించగా ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో భక్తులు పెద్ద ఎత్తున పుణ్యస్నానాలను ఆచరించారు. గురువారం ఉదయం శ్రీవారి ఆలయం సమీపంలోని పుష్కరిణి వద్ద శ్రీదేవి, భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వరుడు, సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపన తిరుమంజనం శాస్త్రోక్తంగా జరిగింది.

ఆర్ఎంపి క్లినిక్‌లలో జిల్లా వైద్యాధికారి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర–పలమనేరు: పట్టణములో నిర్వహిస్తున్న ఆర్ఎంపి క్లినిక్ లపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డిటి సుధారాణి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారిని సుధారాణి ఆర్ఎంపి నిర్వాహకులతో మాట్లాడుతూ ఆర్ఎంపీలు ఇష్టం వచ్చినట్లు ప్రజలకు చికిత్సలు చేయరాదని పేర్కొన్నారు. ఆర్ఎంపీల పరిధిలో ప్రాథమిక చికిత్సలు మాత్రమే చేయాలని ఇంజక్షన్లు, సెలైన్లు ఇవ్వరాదని అలా ఇవ్వడం చట్టరీత్యా నేరమన్నారు. అలా కాదని చట్టాన్ని ఉల్లంఘించి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడిన ఆర్ఎంపీలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా శుక్రవారం నిర్వహించిన తనిఖీల్లో పలమనేర్ పట్టణంలోని టీఎస్ రామచంద్రన్ ఆర్ఎంపి క్లినిక్ నందు విచ్చలవిడిగా ఇంజక్షన్లు, సెలైన్లు ప్రజలకు వేస్తున్నారని సమాచారం అందుకున్న సుధారాణి నిర్వహించిన తనిఖీల్లో వాస్తవాలు వెలుగు చూసాయి. రామచంద్రన్ క్లినిక్ పై చర్యలకు ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆమె వెంట సబ్ యూనిట్ అధికారి జయశంకర్ సిబ్బంది పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర–పుత్తూరు: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక్క దళితులకే నాయకుడు కాదని ఆయన ప్రపంచ మేధావి అని పుత్తూరు తెలుగుదేశం పార్టీ రూరల్ అధ్యక్షులు బాలాజీ అన్నారు. కూటమి ప్రభుత్వంలో తప్పు ఎవరు చేసినా ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షిస్తారని తెలిపారు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వదిలే ప్రసక్తే లేదన్నారు. రెండు రోజుల క్రితం చిత్తూరులో బాలికపై అత్యాచార ఘటన మరువక ముందే మళ్లీ జిల్లాలో ఏదో ఒక ఘటన.. నిందితులను వెంటనే అరెస్ట్ చేయకపోతే తీవ్ర స్థాయిలో ఉద్యమాలు చేపడతామని పుత్తూరు రూరల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలాజీతెలిపారు..

మతోన్మాదులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర–పలమనేరు: దేవలంపెంటలో అంబేద్కర్ విగ్రహాన్ని తగలబెట్టిన మతోన్మాద దుండగులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పలమనేరు అంబేద్కర్ సర్కిల్లో కెవిపిఎస్, వ్యవసాయ కార్మిక సంఘం, బిఎస్పి, ఎమ్మార్పీఎస్, నాయకుల సంయుక్తంగా రాస్తారోకో చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వర్ ఈశ్వర్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబుల్ రాజు బిఎస్పి జిల్లానాయకులు శివాడి గోవిందు మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం కేంద్రంలో ఉన్న ఆర్ఎస్ఎస్ అనుబంధ ప్రభుత్వమైన బిజెపి చెప్పినట్లు భారతదేశంలో అంబేద్కర్ విగ్రహాలను లేకుండా చేయాలనే కుట్రను రాష్ట్రంలో అమలు చేసే బాధ్యత ఈ రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ప్రధానంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి అప్పగించిన నేపథ్యంలో ఇలాంటి ఘటనలు కూటమి ప్రభుత్వం ప్రారంభం నుండి ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని దుయ్యబటారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం భారత రాజ్యాంగం ఇచ్చినటువంటి వారి విధులను సక్రమంగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పి.సుబ్రహ్మణ్యం పాకాల సుబ్రహ్మణ్యం బూడిద పల్లి నరసింహులు, నారాయణస్వామి సరిమట్లపల్లి నరసింహులు కీళ్లపట్ల నరసింహులు నారాయణ నారాయణ పందేరుపల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

గోకులం షెడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ

విశాలాంధ్ర–పూతలపట్టు: బంగారు పాల్యం మండలం. నల్లిశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని కొత్త గొల్లపల్లి గ్రామంలో గోకులం షెడ్డుకు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ భూమి పూజ చేశారు. గురువారం ఉదయం పల్లె పండుగ–2 కార్యక్రమంలో భాగంగా కొత్త గొల్లపల్లె గ్రామంలోని పాడి రైతు సిద్దయ్య స్థలంలో గోకులం షెడ్డుకు భూమి పూజ చేసారు. అనంతరం అక్కడే నిర్వహించిన గోపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ... రైతులు దేశానికి పట్టుకొమ్మలని, రైతులను కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, రైతులను కాపాడుకుని భవిష్యత్తు తరాలను సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు నియోజకవర్గం ప్రత్యేక అధికారి సుబ్రహ్మణ్యం నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ ఛైర్మన్ భాస్కర్ నాయుడు, బంగారుపాళ్యం మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చిట్టెమ్మ, మాజీ మండల అధ్యక్షులు గాలి దిలీప్ కుమార్, నాయకులు ప్రవీణ్, పట్నం గోపి మరియు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవముగా మహిషాసురమర్దిని గ్రామోత్సవం

విశాలాంధ్ర– సూళ్లూరుపేట: సూళ్లూరుపేట పట్టణంలో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా గురువారం చివరి రోజున మహిషాసురమర్దని అలంకార గ్రామోత్సవం అంగరంగ వైభవముగా నిర్వహించారు, ఈ సందర్భముగా ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ దంపతులు, మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం దంపతులు స్వర్ణశోభిత అలంకారంలో ఉన్న చెంగాళమ్మ ను దర్శించి పూజలు చేశారు.

మూడవ విడత రీ సర్వే ప్రారంభం

విశాలాంధ్ర–బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల ధర్మపురి రెవెన్యూ పరిధిలో మూడవ విడత రి-సర్వే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మొత్తం 441 మంది రైతులకు సంబంధించిన 635 ఎకరాల భూములపై రీ-సర్వే నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ధర్మపురి గ్రామ సచివాలయంలో గ్రామ సభను నిర్వహించి, మండల తహసిల్దార్ ప్రసన్నకుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ, కొంతమంది రైతులు సమస్యలతో తమ వద్దకు వస్తున్నారని వారి సమస్యలు తీర్చడానికి మూడవ విడత రీ సర్వే ప్రక్రియ ప్రారంభమైనదని, ప్రతి ఒక్క రైతు భూమిపై సర్వే చేపడతామని, రైతులంతా సహకరించాలని కోరుతున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్, కిషోర్, ఆర్ఐ దాము, వీఆర్వో వెంకటేష్, మండల సర్వేయర్ పి.ఎస్. నరేష్ పంచాయతీ కార్యదర్శి విజయ్, పంచాయతీ సర్వేయర్ ప్రసాద్ రెడ్డి, సచివాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

బోయకొండలో రాహుకాల అభిషేక పూజలు

విశాలాంధ్ర–చౌడపల్లి: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు శుక్రవారం దర్శనం కోసం ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల అభిషేక పూజల్లో దాదాపు 65 మంది దంపతులు పాల్గొన్నారు. ఈవో ఏకాంబరం పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు ప్రధాన అర్చకులు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీపై గ్రామ సభ

విశాలాంధ్ర–ఓజిలి: మండలంలోని కురగొండ గ్రామములో శుక్రవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పై ఈ సీ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహకార సంఘం అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అంకయ్య పాల్గొని మాట్లాడుతూ మా గ్రామంలో గడ్డి పెంపకం, పనిచేసుకునే ప్రతి ఒక్కరికి జాబు కార్డ్ ఇచ్చి పని కల్పించడం, ఉపాధి హామీ పథకం కింద మా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఈసీ సుబ్రమణ్యం కు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కావ్య, నారాయణరెడ్డి, ఉపాధి హామీ సిబ్బంది, పలువురు గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఆధ్వర్యంలో జీఎస్టీ పై ర్యాలీ

విశాలాంధ్ర–పూతలపట్టు: జీఎస్టీ పై శుక్రవారం పూతలపట్టు ఎంపీడీవో నాగరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారిని మధురవాణి జీఎస్టీ అధికారి యోగానంద .పూతలపట్టు పశువైద్యాధికారి విజయ మోహన్ .కొత్తకోట పశువైద్యాధికారి ని దీపానిచాణిక్య ,కోదండ, నాయకులు ఏకాంబరం, సిబ్బంది శ్యామ్ కుమారు, రైతులు పాల్గొన్నారు వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ట్రాక్టర్లో టైర్లో ట్యూబ్ లో బిందు సేద్యంపై 12% నుంచి 5% తగ్గింది అన్నారు. జీఎస్టీ అధికారి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రవేశపెట్టి పెట్టడం మంచి పరిణామమని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిత్యవసర వస్తువులను జీఎస్టీ తగ్గించి పేద మధ్యతరగతి ప్రజలకు జీఎస్టీ ప్రకారం తగ్గించుట పథకం ఇవ్వాలని దుకాణదారులను ఎంపీడీవో నాగరాజు తీవ్రంగా హెచ్చరించారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అంజూరుకు జన్మదిన శుభాకాంక్షలు



విశాలాంధ్ర–శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులకు శుక్రవారం నంద మెడికల్స్ అధినేత నంద కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను శాలువాతో సత్కరించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలను అందజేశారు. ఈసందర్భంగా నంద మాట్లాడుతూ అంజూరు తారకశ్రీనివాసులు వైఎస్ఆర్సీపీ పటిష్టత కోసం నియోజకవర్గంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అదే విధంగా ముక్కంటి ఆలయం లో పలు సంస్కరణలు తీసుకువచ్చిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. అంజూరు తారక శ్రీనివాసులు ఇలాంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గురుమూర్తి, ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం కాల్చడం..

దురదృష్టకరం

- నిందితులను వెంటనే అరెస్టు చెయ్యాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు డిమాండ్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: రాజ్యాంగ నిర్మాత,దళితుల ఆరాధ్యదైవం డా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి కాల్చడం దురదృష్టకరం,దుర్మార్గపు చర్య అని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం తెల్లవారు జామున మండలం లోని దేవలంపేట సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడాన్ని ఖండించారు.ఈ సంఘటన ప్రజాస్వామ్యా నికి మచ్చ అన్నారు. సంఘటనా స్థలానికి పరిశీలనకు వచ్చిన కూటమి నేతలు,వైకాపా నేతలు ఒకరిపై ఒకరు స్టేట్మెంట్లు ఇచ్చుకుని వెళ్లారు తప్ప ఒరిగింది ఏమీ లేదన్నారు.అంబేద్కర్ విగ్రహానికి నిప్పుపెట్టిన వారు ఎంతటివారైనా,ఏ రాజకీయ పార్టీకి చెందినవారైనా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ తో గంటల సమయంలో నే నిందితులని గుర్తించవచ్చు న్నారు.అధికారులు అలసత్వం వహిస్తే సీపీఐ ఆధ్వర్యంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం దళిత హక్కుల పోరాట సమితి నాయకులు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి చంద్ర మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహానికి నిప్పుబెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పోలీసులకు ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,డి హెచ్ పి ఎస్, నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం దారుణం

చిత్తూరు ఎంపీ ,ఎమ్మెల్యేలు

విశాలాంధ్ర -చిత్తూరు : గంగాధర నెల్లూరు నియోజకవర్గం వెదురుకుప్పం మండలం దేవళంపేట వద్ద బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి దుండగులు నిప్పు పెట్టడం దారుణమని, ఇలాంటి హేయమైన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే థామస్ లు వేరువేరు ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగ నిర్మాత, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం దురుద్దేశపూర్వక చర్యగా అభివర్ణించారు. ఇలాంటి హీనమైన చర్యలను కూటమి ప్రభుత్వం సహించదన్నారు. దుండగులు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తి లేదని.. పోలీసు శాఖ వారు ఇలాంటి సంఘటనలపై నిక్కచ్చిగా వ్యవహరించి దోషులకు కఠిన శిక్షణ పడేలా చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రత విషయంలో పోలీసులు కఠినంగా ఉండాలని తెలిపారు.

చిత్తూరులో జీఎస్టీపై ట్రాక్టర్ ర్యాలీ

విశాలాంధ్ర - చిత్తూరు: సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. శుక్రవారంవ్యవసాయ అనుబంధ రంగాల శాఖల ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ తగ్గింపు అనే నినాదంతో ట్రాక్టర్ ర్యాలీని కలెక్టరేట్ ఆవరణ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం అనుబంధాల రంగాల రైతులకు యంత్రాలపై జీఎస్టీ12 శాతం నుండి5 శాతం తగ్గింపు జరగడం వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడుతుందని తెలిపారు. వ్యవసాయ పరికరాలైన : ట్రాక్టరు, టైర్లు, పంపులు, హార్వెస్టర్లపై పన్నును గతంలోని 12 - 18 శాతం నుండి5శాతంకు తగ్గించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని రైతులకు గుర్తించాలని వివరించారు ఈ ర్యాలీ కొత్త కలెక్టరేట్ నుండి సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్ అనే వినాదంతో గిరింపేటలోని పాత కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు రైతులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా తిరుమలేశుని శ్రీచక్ర తిరుమంజనం

పుష్కరిణి స్నానంతో తన్మయత్వం చెందిన భక్తులు

చక్రస్నానంతో ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన గురువారం ఉదయం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీవారి పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. అంతకుముందు తెల్లవారుజామున 3 నుండి 6 గంటల వరకు స్వామివారికి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఉదయం 6 నుంచి 9 గంటల నడుమ శ్రీ భూవరాహస్వామి ఆలయం ముఖ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్ప స్వామివారికి, శ్రీ సుదర్శన చక్రత్తాళ్వార్లకు స్నపనతిరుమంజనం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, ముఖ ప్రక్షాళన, ధూపదీప నైవేద్యం, ఛత్ర ఛామర వ్యజన దర్పణాది నైవేద్యం, రాజోపచారం నిర్వహించారు. వేదాలను టీటీడీ వేదపారాయణదారులు పారాయణం చేశారు. ఈ వేడుకలో ఒక్కో క్రతువులో ఒక్కో రకమైన ఉత్తమ జాతి పుష్ప మాలలను స్వామి, అమ్మవార్లకు అలంకరించారు.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్ద జీయంగారు, శ్రీ చిన్న జీయంగారు గారు టీటీడీ ఛైర్మన్ శ్రీ బీఆర్ నాయుడు, ఈవో శ్రీ అనిల్‌కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జెఈవో శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ మురళికృష్ణ, ఇతర అధికార ప్రముఖులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

15న బంగారుపాళ్యంలో..

మామిడి గర్జన సభ

- మామిడి సంక్షేమ సంఘం నేతలు

విశాలాంధ్ర - చిత్తూరు: జిల్లాలో మామిడి రైతుల సమస్య పరిష్కారంలో జరుగుతున్న విపరీత జాప్యాన్ని అరికట్టాలని, సత్వరం బిల్లులు చెల్లించాలని కోరుతూ ఈనెల 15న బంగారుపాలెంలో మామిడి రైతు గర్జన సభ నిర్వహిస్తున్నట్లు మామిడి రైతుల సంక్షేమ సంఘం, ఉమ్మడి జిల్లా కమిటీ తీర్మానించింది.శుక్రవారం మామిడి రైతుల సంక్షేమ సంఘం, ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యవర్గ సమావేశం చిత్తూరు ఎస్టీయు కార్యాలయంలో టీ. జనార్ధన్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్,, టి. జనార్దన్ సి, మునీశ్వర్ రెడ్డి కె. సురేంద్ర లు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా లో 50,000 మంది మామిడి రైతులకు గుజ్జు ఫ్యాక్టరీలు, ర్యాంపులు, ప్రభుత్వ సబ్సిడీ తో కలిపి రూ 12 చొప్పున 500 కోట్లు చెల్లించాల్సి వుండగా, దీన్ని చెల్లిం చకుండా కాలయాపన చేయడం దుర్మార్గమని పేర్కొన్నారు .ప్రభుత్వ ప్రోత్సాహకం రూ 4 కూడా గత నెల 20తేదీ నుండి వేస్తామని అధికారుల ప్రకటనలు సైతం నీరుగారిపోవడం బాధాకరమన్నారు.గత మూడు నెలలుగా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా ఉద్యమాలు నిర్వహిస్తూ పోరాటం సాగిస్తున్నా కదలిక లేకపోవడం దారుణం అన్నారు. ఈ నేపథ్యంలో అఖిల పక్ష రాజకీయ పార్టీల తోడ్పాటుతో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని కమిటీ నిర్ణయించింది. ఫ్యాక్టరీల వైఖరి ఎండగట్టేందుకు, ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చేందుకు ఈనెల 15వ తేదీన జరుగు రైతు గర్జన సభకు , స్థానిక శాసనసభ్యులు, సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, వైసిపి, బిజెపి, జనసేన, బీసీవై, పార్టీల రాష్ట్ర నేతలు రాష్ట్ర రైతు సంఘం నేతలను సైతం ఆహ్వానిస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు, జనార్ధన్, మునీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. 15 జరిగే జరిగే ఈ కార్యక్రమానికి పాల్గొనేందుకు బంగారుపాళ్యం కు వేలాదిగా మామిడి రైతులు కదలి రావాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ప్రధాన కార్యదర్శిగా సి.మునీశ్వర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కె. సురేంద్ర, ఉపాధ్యక్షులుగా జి.త్యాగరాజ రెడ్డి సహాయ కార్యద ర్శిగా బి. శ్రీనివాసులులను ఏకగ్రీవంగా ఎన్నిక చేసినట్లు అధ్యక్షులు టి.జనార్ధన్ ప్రకటించారు. ఈ సమావేశం లో ఉపాధ్యక్షులు, మునిరత్నం నాయుడు,, ఎ. ఉమాపతినాయుడు, భారతి, బి. మురళి, త్యాగరాజురెడ్డి, సహాయకార్యదర్శులు,వి.సందీప్,బి.శ్రీనివాస్, పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయు విద్యాసాంస్కృతిక సంఘు 50వ వార్షికోత్సవ వేడుకలు

250 మంది విద్యార్థులకు 50 లక్షలు ఉపకార వేతనాలు

విశాలాంధ్ర - పూతలపట్టు: చిత్తూరు జిల్లాపూతలపట్టు మండలం పేటమిట్టలో50వశ్రీకృష్ణదేవరాయ విద్యా సాంస్కృతిక సంఘ వార్షికోత్సవంవేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతంలో ప్రతిభకలిగిన ఎంతోమంది పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తమవంతుసహాయ సహకారాలుఅందించాలనే నెపంతో కీర్తిశేషులుమాజీఎంపీ పాటూరి రాజగోపాల్నాయుడు స్ఫూర్తితో డాక్టర్ రామచంద్ర నాయుడుశ్రీకృష్ణదేవరాయ విద్యాసాంస్కృతిక సంఘాన్ని స్థాపించి, అందులో ఎంతో మందిదాతలనుభాగస్వాములుగా చేసి, పదవ తరగతిలో ప్రతిభకనపరచినవిద్యార్థులకు మరియు ఇంటర్, డిగ్రీ , బీటెక్, సిఏ మొదలైన కోర్సుల్లో ప్రతిభ కనపరచిన250మంది విద్యార్థులకువిద్యార్థులకు50లక్షలరూపాయలు పకారవేతనాలను అందించారు.ఈసమావేశంలో మాజీ మంత్రి గల్లా అరుణ కుమారి ఇటీవల తాను రాసిన స్వీయచరిత్రపుస్తకఆవిష్కరణ జరిగింది.ఆ పుస్తకం మొదటి ముద్రణలోని 5000 పుస్తకాలు అమ్ముడయ్యాయి.ఆ పుస్తకాల ద్వారావచ్చిననగదు నుగతసంవత్సరము అక్షరాల 50 లక్షల రూపాయలు, ఈ ఏడాది 50 లక్షల రూపాయలు మొత్తం కలిపి కోటి రూపాయలు పేద విద్యార్థుల చదువుకు ఉపయోగపడాలనే సదుద్దేశంతో ఆమొత్తాన్నిట్రస్టుకువిరాళంగాఅందించడానికి చాలా సంతోషపడుతున్నామని అదేవిధంగా ఇది నా డబ్బు కాదు, పదివేల మంది చేతుల ద్వారా విరాళంగా అందించారు ఈసంస్థద్వారా లబ్ధి పొందుతున్న విద్యార్థు లు అందరూ కూడా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలిపారు.